# సూర్య

నేటి దినపత్రిక

18వ వార్షికోత్సవం

www.suryaa.com

## ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,8 ఫిబ్రవరి 2025 — 8 పేజీలు


## 24 నుండి జరిగే శివరాత్రి మహోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**టీ.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నర్సాపురంలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో శుక్రవారం 29వ శివరాత్రి కళ్యాణ మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌రాజు ఆధ్వర్యంలో తహసిల్దార్ సాయిబాబు,సబ్ ఇన్స్పెక్టర్ జయ బాబు,విద్యుత్ అధికారి శ్రీనివాస్‌శివరాత్రిమహోత్సవకరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగాశివభక్తులు పసుమర్తిరాము మాట్లాడుతూ ఈసంవత్సరంశివరాత్రి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు 5రోజులు దాతలసహకారంతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ సునంద,తాసిల్దార్ సాయిబాబాకు,

- తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీగా నామినేషన్లు

### - ఇంత వరకు మొత్తం 20 మంది అభ్యర్థులు 24 సెట్లు దాఖలు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం 18 సెట్ల నామినేషన్లు దాఖలు కాగా, ఇదివరకే నామినేషన్ వేసిన కాకినాడకు చెందిన పేపకాయల రాజేంద్ర, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ములగల శ్రీనివాసరావు మరో రెండు సెట్లు నామినేషన్ ను సమర్పించారు. ఏలూరు కలెక్టరేట్లో తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వివారికి పేరాబత్తుల రాజశేఖర్ వారి తరపున కాకినాడకు చెందిన ఎస్.వి. విశ్వనాధం నామినేషన్ దాఖలుచేశారు. పెద్దాపురంకుచెందినవానపల్లి శివగంగవీర గణేష్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన బండారు రామ్మోన్ రావు, దొడ్డిపట్ల పెదలంకకు చెందిన నేతిపూడి సత్యనారాయణ నామినేషన్ దాఖలుచేశారు. ఏలూరుకు చెందిన పచ్చిగోల్ల దుర్గారావు, భీమవరంకు చెందినబొమ్మిడి సన్నిరాజ్,రాజమండ్రికి చెందిన జి.వి. సుందర్,రామచంద్రపురంకు చెందినకుక్కల గోవిందరాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకుచెందినకాంద్రేగుల నరసింహులు, జగ్గంపేటకు చెందిన గద్దే విజయలక్ష్మి, నర్సాపురంకు చెందిన కట్టా వేణుగోపాలకృష్ణ, డా.బి.ఆర్. అంబేద్కర కోనసీమ జిల్లాకు చెందిన మాకే ప్రసాద్, పోలవరంకు చెందిన చిక్కాల దుర్గారావు, నిడదవోలుకు చెందిన తాళ్లూరి రమేష్, ఏలూరు కు చెందిన చిక్కా భీమేశ్వరరావు, ఇదిలా ఉండగా ఇదివరకే నామినేషన్ వేసిన కాకినాడకు చెందిన పేపకాయల రాజేంద్ర, తూర్పుగోదావరి జిల్లాకుచెందినములగల శ్రీనివాసరావు మరోసెట్టు నామినేషన్‌ను సమర్పించారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన అభ్యర్థులతో జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వి ప్రమాణం చేయించారు. దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం నాటినుండి ఇప్పటివరకు మొత్తం 20 మంది అభ్యర్థులకు చెందిన 24సెట్లనామినేషన్లు దాఖలయ్యాయి. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి,జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



## దశలవారీగా ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యం ..

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని హైదరాబాద్ ఏ.ఈ టెక్నాలజీ కంపెనీ ప్రతినిధులు కలిసి,ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వారు తయారు చేసిన బయో ఎలైట్ ఉత్పత్తులను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు కంపెనీ ప్రతినిధి కె.దిలీప్ వివరిస్తూ వాటర్ బాటిల్, వాటర్ గ్లాస్,లిక్కర్ గ్లాస్, స్ట్రా, వివిధ రకాల క్యారీ బ్యాగులు,వివిధ సైజుల్లో డస్ట్ బిన్ కవర్స్, రెస్టారెంట్లో, కర్రీపాయింట్‌లో వినియోగించే ఫుడ్ ప్యాకింగ్ డబ్బాలు,కర్రీ ప్యాకింగ్ కవర్స్, భోజనం ప్లేట్లు తదితరాలను మొక్కజొన్న కండి లోపలి భాగాన్ని

- తరువాయి 2లో..

## సుప్రీం కోర్టు ఆదేశాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

### - కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలి
### - కేంద్ర పర్యావరణ,అటవీశాఖ మంత్రి భూపేందర్‌కు ఎంపీ మహేష్ విజ్ఞప్తి



**ఢిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో :** ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణ జోక్యం చేసుకుని, కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఇందిరా పర్యావరణ్ భవన్ లో కేంద్ర మంత్రిని ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. 2025 జనవరి 16న సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో కొల్లేరు సరస్సు ప్రాంతంలో దీర్ఘకాలికంగా నివసిస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్న విషయాన్ని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

- తరువాయి 2లో..

## బిజేపి సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలి

### - మండలాధ్యక్షులకు సూచన - త్వరలోనే ప్రతి మండలలలో పర్యటన
### - కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీని పటిష్టం చేయడానికి శక్తి వంచన లేకుండా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కృషి చేయాలని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరంలోని బిజెపి నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన బిజెపి జిల్లా పదాధికారులు, నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పోలింగ్ బూత్‌స్థాయినుండి పార్టీనిబలోపేతం చేయటంపై దృష్టి పెట్టాలని,మూడు నెలలు నూతన మండల అధ్యక్షుల పనితీరు పరిశీలిస్తామని బాధ్యతతోపార్టీ అభివృద్ధికి కృషిచేయాలని మండల అధ్యక్షులకు సూచించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. 10 కోట్ల మంది తో ప్రపంచంలో అత్యధిక మంది సభ్యులు గల పార్టీగా బిజెపి అవతరించిందన్నారు. పార్టీ కోసం కృషి చేసే కార్యకర్తలను గుర్తించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. త్వరలో జిల్లాలోని ప్రతి మండలంలోని తానుపర్యటన చేస్తానని, అభివృద్ధికి రోల్ మోడల్‌గా జిల్లాను

- తరువాయి 2లో..

# తోటి వారికి సాయం చేసే విషయంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలి



ఏలూరు,మేజర్ న్యూస్: తోటి వారికి సాయం చేసే విషయంలో ప్రతిఒక్కరూ తమకు చేతనైన తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య(చంటి) పిలుపునిచ్చారు. సంపాదించిన దానిలో ఎంతోకొంత దానం చేసినప్పుడే నిజమైన ఆత్మసంతృప్తి కలుగుతుందని అభిప్రాయ పడ్డారు. ఇటీవల ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి చంటిని కలిసిన సయ్యద్ మున్నీ అనే మహిళ తన భర్త ఆపరేషన్‌కు రూ.2లక్షల 70వేల రూపాయలు ఖర్చు అవుతుందని,సాయం చేయాలని కోరడంతో హుటాహుటిన స్పందించిన ఆయన తక్షణ సాయం అందించేందుకు ముందడుగు వేశారు. తన సొంత నగదు 25వేల రూపాయలు అందించి ఆమెకు ధైర్యం చెప్పారు. రూ.1లక్ష రూపాయలను డ్వాక్రా గ్రూప్ ద్వారా సాయంగా పొందాలని సూచించారు. మిగిలిన నగదు సమకూర్చేందుకు దాతల్ని స్వయంగా కలిసిన ఎమ్మెల్యే చంటి సాయం చేయాలని కోరారు. దీనిలో భాగంగా గురువారం ఏలూరు 1టౌన్‌లోని శుభం జ్యూయలర్స్ అధినేత చక్కా రాజారావు 20వేల రూపాయలు, వ్యాపారవేత్త లక్కీ నరసింహారావు 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా ఆ నగదును ఎమ్మెల్యే బడేటి చంటి బాధితుని భార్య మున్నికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాటా ్లడుతూ దానం చేయాలనే గుణాన్ని ప్రతిఒక్కరూ అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే సాయం చేసేందుకు ముందుకొచ్చిన చక్కా రాజారావు, లక్కీలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు షేక్ మీరా,కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం టిడిపి నాయకులు అమరావతి అశోక్, చక్కా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే 'మద్దిపాటి'



ద్వారక తిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో ముత్యాల అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతమనేని హనుమంతరావు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండో రోజుకి చేరిన ఉల్కన్ జీ ఉత్సవాలు



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో నిర్వహిస్తున్న ఉల్కన్ జీ కల్చరల్ ఫెస్ట్ 2కె25 కార్యక్రమం శుక్రవారం రెండో రోజుకి చేరుకుంది. విద్యార్థులు ఫన్నీ గేమ్స్ ఆడుతూ,స్వీయచిత్రాలు దిగుతూ సందడి చేశారు. లిటరేట్ అండ్ డిబెట్ క్లబ్ ఆధ్వర్యంలో హ్యాంగ్ మేన్, బృందావనం క్లబ్ ఆధ్వర్యంలో మట్టితో రకరకాల రంగుల బొమ్మల తయారీ, ఫోటోగ్రఫీ అండ్ పెయింటింగ్ ఆధ్వర్యంలో స్టిక్ స్మిక్, మెకానికల్ ఇంజనీరింగ్ క్లబ్, ఐ ఈఈఈ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ రేస్ వంటి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు బహుమతులతోపాటు మొక్కలను అందజేశారు. రకరకాల ఫన్నీ గేమ్స్ తోపాటు విద్యార్థులు స్వీయచిత్రాలు దిగుతూ సందడి చేశారు. సాయంత్రం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ కె.హిమబిందు,డాక్టర్ జీబీ.వీరేష్ కుమార్,అసోసియేట్ డీన్ డాక్టర్ తలారి రేష్మా,ఆచార్యులు సంతోష్ కుమార్, క్లబ్ కార్యదర్శులు ప్రశాంత్,శర్వాన్, తేజ,హర్ష,మారుతి, గాయత్రి, అర్చన,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికి ఇళ్లు ఇవ్వాలి

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్



ఏలూరు,మేజర్‌న్యూస్: సిపిఐ ఏలూరు 1వ డివిజన్ శాఖ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో సెంటు ఇళ్ళ స్థలం, గ్రామీణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేసి అట్టహాసంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం చేయడం మరిచిపోయిందని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పట్టణ ప్రాంత ప్రజలకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలల్లో కావస్తున్న కావస్తున్నందున దానిపై సమగ్రమైన చర్యలు తీసుకుని పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ నెల 10వ తేదీన పూర్తి చేసిన అర్జీలను జిల్లా కలెక్టర్‌కి అందించే కార్యక్రమంలో లబ్దిదారులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాలను లబ్దిదారులకు తక్షణమే అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి, సమితి సభ్యులు మావూరి విజయ,బళ్ల కనక దుర్గారావు,గొర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పథకం ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలి



లింగపాలెం,మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంపీడీవో వాణి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ అధికారులు ఉపాధి హామీ సిబ్బంది ఆయా శాఖల పనితీరును మెరుగు పరచాలని అదేవిధంగా మండలంలో ప్రతి గ్రామంలోనూ అవకాశం ఉన్న ప్రతి ఇంటికి కంపోస్ట్ పెట్టును కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరే విధంగా అందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి జీవీరత్నకుమార్, మండల వ్యవసాయ అధికారి, ఏపీవో వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ అండ్ ఎస్ ఎం ఆర్ సి ప్రధుదాస్, అగ్రికల్చర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో మరచిపోయిన బ్యాగు తిరిగి అప్పగించిన ఏలూరు టూ టౌన్ పోలీసులు



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు ఆర్ఎంఎస్ కాలనీకి చెందిన డాక్టర్ గౌరీపతి అను అతను ఏలూరు బస్టాండ్‌కు ప్రయాణంలో భాగంగా తన ఇంటి వద్ద ఆటో ఎక్కి అందులో మరిచిపోయిన బ్యాగును ఏలూరు టూ టౌన్ పోలీసులు తిరిగి అప్పగించారు. తన విలువైన వస్తువులు ఉన్న బ్యాగ్‌ని ఆటోలో మర్చిపోయినట్లుగా ఏలూరు 2 టౌన్ పోలీస్ వారికి సమాచారం అందించారు.టూ టౌన్ ఇన్స్పెక్టర్ వైవి రమణ ఆదేశాలపై మహిళా ఎస్సై నాగ కళ్యాణి అతను ప్రయాణం చేసిన ఆటో వివరాలను గురించి తెలుసుకొని ఆటోలో మర్చిపోయిన బ్యాగ్ ను ఆటో డ్రైవర్ గమనించక పోవడం వలన వెనక సీట్లో ఉన్నట్లు గుర్తించారు. ఆ బ్యాగును డాక్టర్‌కి వశ పరిచిన దానిపై టూ టౌన్ పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## 24 నుండి జరిగే శివరాత్రి మహోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

మొదటిపేజి తరువాయి

ఎస్సై జయబాబుకు,ఏ ఈ శ్రీనివాస్‌కు ఎండిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ రఘురాం.కు ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ రాజు శాలువలతో సత్కరించారు.అనంతం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని మురళి,శ్రీనురాజు, దేవరపల్లిముత్తయ్య, అద్దంకిమహేశ్వరరావు,ె ఎరంరాంబాబు, కాశనేని వెంకటరావు, లింగారెడ్డి శ్రీను,పెద్దన్న సత్య నారాయణ, చింతలపూడి నవీన్‌వెజ్జురాజు,మణికంఠతోపాటుఅధిక సంఖ్యలో శివ భక్తులు పాల్గొన్నారు.

## దశలవారీగా ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

వినియోగించి తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. మేము తయారుచేసిన ఉత్పత్తులు సుమారు నాలుగు నుండి ఐదు నెలల కాలంలో భూమిలో డీ కంపోస్ట్ అవుతాయని వివరించారు. శ్రీశైలం, కేరళ దేవాలయాల వద్ద వాటర్ బాటిల్స్ అమ్మకాలకు అనుమతులులభించాయని,త్వరలోసరఫరాచేయడం జరుగుతుందని తెలిపారు.కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించిన వాటిని జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించి " డైక్లోరోఈథేన్ "ద్రావణంతో తనిఖీ చేయించడం జరిగింది.ప్లాస్టిక్ అయితే ఈ ద్రావణంలో ఉంచితే కరగవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక వాటర్ బాటిల్ వాటర్‌తో కలిపి ధర రూ.30 లు ఉంటుందని, ఆరు నెల వరకు ఆ బాటిల్‌ని రీయూజ్ చేయొచ్చని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులతో పోలిస్తే వీటి ధర సుమారు 20 నుండి 30 శాతం అదనంగా వెచ్చించాల్సి ఉంటుందని ఆసంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో దశలవారీగా ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొట్టమొదటిగా జిల్లా కలెక్టరేట్‌లోని అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా స్టీల్ బాటిల్స్,స్నాక్స్ ప్లేట్స్, టీ త్రాగడానికి గాజు గ్లాసులు, స్టీల్ వాటర్ గ్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణంలోని అన్ని టీ స్టాల్స్ లో,మద్యం షాపుల్లో ప్లాస్టిక్ టీ గ్లాసులు, వాటర్ గ్లాసులు,వివిధ వాణిజ్య అంగళ్ళల్లో క్యారీ బ్యాగులు నిషేధిస్తూ ప్రకటించడం జరిగిందని తెలిపారు. వేడివేడి పదార్థాలను ప్లాస్టిక్ గ్లాసులు, కర్రీ పాయింట్ లో వినియోగించే కవర్లు, హోటల్స్ లో వినియోగించే ఫుడ్ ప్యాకింగ్ మెటీరియల్ కారణంగా లక్షలాదిమంది క్యాన్సర్ భారిన పడుతున్నారని పరిశోధనలో తేలిందన్నారు.

## సుప్రీం కోర్టు ఆదేశాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కోర్టు జారీ చేసిన ఆదేశాలతో 122 గ్రామాలలోని రైతులు, ప్రజల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని,తరతరాలుగా అక్కడి భూమిపై ఆధారపడిన మూడు లక్షల మందికి పైగా ప్రజల మనుగడను ప్రమాదంలో పడేసిందని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు. కొల్లేరు అభయారణ్యం ప్రాంతం నుండి 14,861 ఎకరాల ప్రైవేట్ భూములు, 7,102 ఎకరాల అసైన్డ్ భూములకు సరిహద్దులు పునరుద్ధరించాలని సిఫార్సు చేస్తూ నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ (ఎన్.బి.డబ్ల్యు.ఎల్) మంజూరు చేసిన వెసులుబాటును అమలు చేసే వీలు కల్పించాలని ఎంపీ మహేష్ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొల్లేరు ధ్వంసం ప్రక్రియపై స్టే కోరాలని, ఈ భూములపై ? ఆధారపడి జీవిస్తున్న మూడు లక్షల మందికి పైగా ప్రజలు వలసబాట పట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయం సమర్థవంతంగా అమలు చేసేలా సహకరిస్తూ కొల్లేరు ప్రాంత ప్రజలకు తగిన న్యాయం చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. కొల్లేరు ప్రాంత ప్రజల తరఫున తాను చేసిన విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.

## బిజెపి సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలి

మొదటిపేజి తరువాయి

తీర్చిదిద్దడం జరుగుతుంది అని శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు తాతాజీ పలువురు జిల్లా పదాధికారులు,నూతనంగా ఎన్నికైన బిజెపి మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం : డిఇఓ నారాయణ

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ప్రెసిడెంట్ గా నిర్వహించబడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ వివిధ ప్రభుత్వ శాఖల నుండి రక్త సేకరణలో భాగంగా విద్యాశాఖ నుండి రాయలం గ్రామపంచాయతీలో గల ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం ఎందరో జీవితాలకు పునర్జన్మ నిస్తుందని, విద్యాశాఖలో పనిచేస్తున్న ఆసక్తిగల ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది రక్తదానం చేయాలని, ఒకరిచ్చే రక్తదానం ముగ్గురు జీవితాలను కాపాడుతుందని అన్నారు. శుక్రవారం భీమవరం పట్టణంలోని రాయలం గ్రామంలో రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ నందు, తాడేపల్లిగూడెంలోను, ఫిబ్రవరి 11న నరసాపురం,పాలకొల్లు కేంద్రాల లోను,13న తణుకులోను,14న భీమవరం రాయిలంలోని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు రక్త సేకరణ జరుగుతుందని తెలియజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఎం.శివరామభద్రి రాజు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సేకరించిన రక్తం ఎంతో మంది జీవితాలను కాపాడుతుందని, భీమవరం పట్టణానికి దగ్గరలో రాయలం గ్రామంలో రెడ్ క్రాస్ సంస్థ నూతన భవనంలో అత్యంత ఆధునికమైన పరికరాలతో నిర్వహిస్తున్నామని అన్నారు. పాలకోడేరు మండలం గొల్లలకోడేరు నందు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు జరుగుతున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమం నుండి కార్యక్రమం కోఆర్డినేటర్,ఎం ఈ ఓ ఉంగరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 36 మంది ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. వీరిని అభినందించి జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ, రెడ్ క్రాస్ చైర్మన్ శివరామరాజు సర్టిఫికెట్లు అందించారు. ముఖ్యంగా ఈ క్యాంపులో మహిళా టీచర్లు అత్యధికంగా ఉత్సాహంగా పాల్గొనడం మరొక విశేషం. ఈ కార్యక్రమంలో భీమవరం ఉప విద్యాశాఖాధికారి నాగరాజు,ఎంఈఓ 1 ఎన్.శ్రీనివాస్, వీరవాసరం ఎంఈఓ శ్రీమన్నారాయణ, ఎండీఎం ఎస్ఎస్ కోఆర్డినేటర్ కృష్ణారావు, చిన్నయ్య, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ ట్రెజరర్ కె బి తిరుపతిరాజు, మెంబర్ సిహెచ్ ఫణికుమార్, కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు, లైఫ్ మెంబర్ జీ.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.






## వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** బాల బాలికలతో పనిచేయించడం చట్టరీత్యా నేరమని వారు తప్పనిసరిగా చదువుకునే విధంగా చట్టాలు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అన్నారు. శుక్రవారం వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా వెట్టి చికారీ వ్యవస్థ పై గోడ పోస్టర్ ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భముగా జెసి ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వెట్టి చికారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ ను పూర్తిగా రూపమాపేందుకు సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. సమాజంలో వెట్టిచాకిరి కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ పి. శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఏ. శ్రీనివాస్, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, సిడబ్ల్యుసి చైర్మన్ పి. వెంకటేశ్వర రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, మహిళా పోలీస్ ఎస్ఐ వి. కాంతిప్రియ , ఐసిడిఎస్ పిడి పి. శారద, డిసిపివో సూర్యచక్రవేణి, పలువురు కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న టిడిపి



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని టిడిపిపార్టీ రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ కూరాకుల వీర వెంకట సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ జరిగిన క్యాబినెట్ సమావేశంలో నామినేటెడ్ పోస్టులు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం చాలా హర్షించదగ్గ విషయమని రాష్ట్ర బీసీ సంఘాల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

# దళితుల స్మశాన భూమికి రక్షణ కల్పించాలి

**– వ్యవసాయ కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో ముందూరులో పర్యటన**



**పెదవేగి,మేజర్ న్యూస్ :** ముందూరు దళితవాడ స్మశాన భూమికి రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెదవేగి మండలం మండూరు గ్రామంలో అక్రమణకు గురైన దళితుల స్మశాన భూమిని పరిశీలించడం జరిగింది. శుక్రవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ,పేదలు,దళితులతో కలిసి స్మశాన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా పి.రామకృష్ణ, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులు కొన్ని సంవత్సరాల నుండి వారు చనిపోయిన వారిని పూడ్చి పెట్టడం లేదా ఖననం చేసుకునే స్మశాన భూములను అన్యా క్రాంతం చేసి భూస్వాములు అక్రమంగా ఆక్రమించుకున్నారని దుయ్యబట్టారు. పేదలకు, దళితులకు చెందిన స్మశాన భూముల రక్షణ కోసం 2005 సంవత్సరంలోనే అప్పటి ప్రభుత్వం జీవో 1235 తీసుకువచ్చి దళితుల స్మశాన భూమికి రక్షణ కల్పించిందన్నారు. ఈ జీవోను అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. దళితులకు సాగు భూమి లేకుండా ఓ పక్కన ఇబ్బందులు పడుతుంటే చనిపోయిన తర్వాత కూడా ఖననం చేసుకోవటానికి ఉన్న భూమిని కూడా ఆక్రమణ చేయటం సిగ్గుచేటన్నారు. దళితుల భూములకు రక్షణ కల్పిస్తూనే స్మశాన భూములకు కూడా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దళితుల స్మశాన భూమి ఆక్రమణ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బట్టు మోషే, కొరపాటి విజయ్, గడ్డం గంగరాజు, జాలాది శ్రీను, గడ్డం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పై విద్యార్థులకు ప్రతిభా అవార్డులు



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవాల సందర్భంగా ముదినేపల్లి విద్యార్థులు కైకలూరు ఆటపాక పక్షుల కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన,క్విజ్ ,పక్షుల మట్టి బొమ్మలు తయారీలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ముదినేపల్లి గౌతమ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ కే సుబ్బయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లి పోటీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజేతలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని పాఠశాలకరస్పాండెంట్ మదన్,ఉపాధ్యాయులు అభినంది ంచారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు ఇవే

**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** విద్యుత్ మరమ్మత్తులు కారణంగా ముదినేపల్లి , పెదపాలపర్రు సబ్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాలలో నెల 8 ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు గుడివాడ డివిజనల్ ఇంజనీర్ జిబి ఇంజనీర్ జి బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## టిడిపి బీసీ నేత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కూరాకుల వీర వెంకట సత్యనారాయణ తండ్రి శ్రీమన్నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంవటేశ్వర రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంటా బాబ్జి,ఏలేటి సత్యనారాయణ,పెద్దిరెడ్డి శ్రీనివాస్, కూనపాము రామారావు, యుగంధర్, వాసిరెడ్డి చందు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాధవాయిపాలెం రేవులో ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీడీవో



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల సందర్భంగా నర్సాపురం నుండి తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి వెళ్లే మాధవాయపాలెం రేవులో ఏర్పాట్లను ఇన్చార్జ్ ఎంపీడీవో వీరభద్ర రావు పరిశీలించారు. శుక్రవారం రాత్రి అంతర్వేది గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం జరగన ున్నందున నరసాపురం నుండి పంటు ద్వారా గోదావరి దాటే యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాల ని నిర్వాహకులను కోరారు. శుక్రవారం సాయంత్రం నుండి అది క సంఖ్యలో భక్తులు రేవు దాటే అవకాశం ఉన్నదని దీనిని గమని ంచి రేవు పాటదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యాత్రికు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భీమవరంలో శరవేగంతో పార్కుల అభివృద్ధికి చర్యలు





– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రధాన పార్కులో జరుగుచున్న పార్క్ అభివృద్ధి పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్కులో అభివృద్ధి పనులకు డిజైన్ చేసిన డ్రాయింగ్ ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో జరుగుచున్న పనులను తనిఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్నంలోని దాతల సహకారంతో భీమవరంలోని అన్ని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా హౌసింగ్ బోర్డ్ లోని ప్రధాన పార్కును ఇప్పటికే రూ.10 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ రీ మోడలింగ్, స్ట్రక్చర్స్ ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా 20 లక్షల రూపాయలు విలువైన పనులను చేపట్టాల్సి ఉందని, ప్రధానాకర్షణగా నటరాజ విగ్రహం, రెండు గజిబాలు ఏర్పాటు చేయడానికి డిజైన్ లో పొందుపరచడం జరిగిందని వీటికి సుమారు మరో రూ.10 నుండి 15 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ పార్కు అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిధులను సమకూర్చడం జరుగుచున్నదని వెల్లడించారు. తొలుత హౌసింగ్ బోర్డ్ కాలనీలో సుమారు రూ.3 లక్షల రూపాయల వ్యయంతో హౌసింగ్ బోర్డ్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాల మానిటరింగ్ ను పరిశీలించి,ఏ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు, నైట్ విజన్ ఉంటుందా తదితర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంలో భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.రామారావు,సెక్రటరీ జె.మధుసూదనరావు, ట్రెజరర్ సిహెచ్ వి ఎల్ సత్యనారాయణ, హౌసింగ్ బోర్డ్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ కంతేటి వెంకటరాజు,సెక్రటరీ కె.బాల వెంకటరత్నం,శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, స్థానిక పెద్దలు ఎస్.సూర్య నారాయణ రాజు, ఎం.రాంప్రసాద్, వైవిఎస్ అప్పారావు, ఎ.బంగారు రాజు, జె.గాంధీ, కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలలో కాంగ్రెస్ బృందం పర్యటన

**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని పోలవరం ముంపు గ్రామాల నిర్వాశితులు సమస్యలు తెలుసుకోవటం కోసం కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ బండి విజయ భాస్కరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ బృందం గత మూడు రోజులు నుండి సీతారాంపురం, గొమ్ముగూడెం దాచారం, బెస్తగూడెం, కివ్వక, మాధవరం దామరచర్ల ఇలా మొదలైన గ్రామాలలో పర్యటన చేసి నిర్వాశితులు సమస్యలను అడిగి తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా బండి విజయభాస్కర్ రావు మాట్లాడుతూ నిర్వాశితులు 2013 భూసేకరణ చట్ట ప్రకారం ఆనాడు వున్నా పాత మార్కెట్ రేట్ ప్రకారమే ఈనాడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వటం జరిగింది అని ఈనాడు వున్నా మార్కెట్ రేట్ల తో పోల్చితే ఒక్కశా తం మాత్రమే ఇచ్చారని ఈరోజు మార్కెట్ తో పోల్చుకుంటే ఇంకా మూడు రేట్లు ఇవ్వాలి అని అలాగే మిగిలిన భూమికి కూడా నష్టపరిహారం ఇవ్వాలి అని అన్నారు. అలాగే గ్రామాలు తరలించే నాటికి 18సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలి అని ఈనెల 5న జరిగిన గ్రామసభ చాలా గందరగోళం గా జరిగింది అని నిర్వాశితులు ఇచ్చిన ప్రతి దరఖాస్తుని పరిశీలించి వారికి



న్యాయం చేయాలి అని వారు డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జి. రాజులు ఉప అధ్యక్షులు. వడ్డె రఘు యస్ టీ సెల్ నాయకుడు మడకం వీరయ్య బి సి సెల్ నాయకుడు బాణాల వీరచారి, అనుకోకు. శ్రీనివాస్, కోమల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోతున్న పత్తి, మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** అన్ని రకాల వడుదుడుకులను ఎదుర్కొని పత్తి, మిర్చి పండించిన రైతులకు కనీస ధరలు రాక నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. క్వింటాల్ పత్తికి రూ.10 వేలు,క్వింటాల్ మిర్చికి రూ.25 వేలు కనీస ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పత్తి, మిర్చి వ్యాపారులు ధరలు తగ్గించి రైతులకు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నారని చెప్పారు.

గత సంవత్సరం క్వింటాల్ రూ.12 వేలు పలికిన పత్తి ధర ఈ సంవత్సరం పత్తి దిగుబడులు తగ్గిపోవడమే కాకుండా ధర కూడా రూ.5600 నుండి రూ.6300లకే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు.ఒకవైపు పత్తి విత్తనాలు, ఎరువులు,క్రిమిసంహారక మందుల ధరలు,వ్యవసాయ ఉపకరణాల ధరలు, వ్యవసాయ కూలీలకు ధరలు అన్ని పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్లక్ష్య వైఖరి విడనాడి సిసిఐ తక్షణమే పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,క్వింటాల్ పత్తికి కనీస మద్దతు ధర 10 వేలు పత్తిని కొనుగోలు చేయాలని, పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య, జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులు బోడిక రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ కూలీల పాత్ర కీలకం

– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం మొండూరు గ్రామ పరిధిలోని పాత చెరువు వద్ద శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొని ఉపాధి కూలీలతో కొంతసేపు వారితో పనిచేసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలతో సొంత కుటుంబ సభ్యుడిలగా ముచ్చటిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి వారితో మమేకమయ్యారు. కూలీలతో కలిసి పలుగు చేపట్టి మట్టి పనులు నిర్వహిస్తూ వారిని మరింత ఉత్సాహ పరిచారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు అందించడంతో పాటు వేతనం రూ.300 లు అందించేలా అండగా ఉంటామని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.

## 35 మంది వాహన దారులపై కేసులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా రవాణా శాఖ వాహన తనిఖీ అధికారులు శుక్రవారం వట్లూరు రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల వద్ద సుమారు 130 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో హెల్మెట్ ధరించనవి, డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటివి తదితర ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై 35 కేసులు నమోదు చేసి 5 వాహనాలను నిర్బంధించారు. ద్విచక్ర వాహనం నడుపుతూ వచ్చిన రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను నాలుగు బృందాలుగా విభజించి వాహన తనిఖీ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు ఇందులో భాగంగా హెల్మెట్ ఆవశ్యకతను మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ప్రయోజనాలను వివరిస్తూనే రహదారి భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శేఖర్ అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఎండి జమీర్ కళ్యాణి నెహ్రూ పి నరేంద్రబాబు డి ప్రజ్ఞ పాల్గొన్నారు

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ : 144వ సెక్షన్ విధింపు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అరుంధతి పేటలో గురు వారంజరిగిన ఒక సంఘటనచిలికి చిలికి గాలివానగా మారింది.శుక్రవారం రెండు కులాల మధ్య కర్రలతో రాళ్లు రువ్వు తూ కొట్టుకున్నారు. పరిస్థితి తెలుసుకున్న డి.ఎస్.పి శ్రీ వేద సిబ్బంది తో కలిసి ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులు ఎంత చెబుతున్నప్పటికీ ఇ రువర్గాలు వినక పోవడంతో 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించారు.

ఆ ప్రాంతంలో ఎవరు గుంపులుగా సంచరించకూడదని ఆదేశాలు జారీ చేశారు. అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.టౌన్ సిఐ యాదగిరి, ఎస్సైలు ముత్యాలరావు జయలక్ష్మి, సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. గాయపడిన పలువురుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మహిళలపై దాడి సహించరానిది





**– రాష్ట్రంలో హిందువులపై పెరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలి**

**– బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి**

**తణుకు,మేజర్‌న్యూస్:** తణుకు మండలం దువ్వ గ్రామంలోని సూర్యనారాయణ స్వామి దేవాలయంలో కోలాటం ఆడుకున్న మహిళలపై ఇద్దరు యువకులు మద్యం సేవించి వీరంగం సృష్టించి మహిళలపై దాడి చేయడం చాలా దారుణమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. శుక్రవారం సాయంత్రం సంఘటన జరిగిన ప్రాంతాన్ని గారపాటి చౌదరి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, ముళ్ళపూడి రేణుక, పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు పరిశీలించారు. గాయపడ్డ వారిని పరామర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా గారపాటి చౌదరి మీడియాతో మాట్లాడుతూ కొంతమంది యువకులు ఉద్దేశపూర్వకంగా దాడి చేసి బెదిరింపులకు దిగుతున్నారని అలాంటి వారిపై పోలీసులకు కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. దాడికి పాల్పడ్డ నిందితులు తమపై కేసులు పెట్టి తాము జైలుకు వెళ్లిన బయటకు వస్తాం ఈ కేసులన్నీ మాకు అలవాటే మీ అంతు చూస్తామంటూ బెదిరింపులకు దిగిన పోలీసులు కఠినచర్యలు తీసుకోకపోవడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. అద్దంకి వెంకన్న, కాకి రవికుమార్ అనే నిందితుడు పై పోలీసులు ఏ చర్యలు తీసుకున్నారో చెప్పాలన్నారు. రెండు నెలలు క్రితం పట్టపగలు కత్తితో తిరుగుతూ కొంతమందిపై దాడిచేస్తున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని ఇక్కడ ప్రజలు చెబుతున్నారని ఆయన అన్నారు.గత ప్రభుత్వ లో దేవాలయాల్లో దాడులు,రథాలు తగలబెట్టడం వంటి చూసామని, ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో హిందువులంతా ప్రశాంతంగా ఉన్నారని అనుకున్న సమయంలో మచిలీపట్నం, పెడన, చిత్తూరు జిల్లాలో వీకోట లో, ఇప్పుడు తణుకు మండలం దువ్వ గ్రామంలో హిందువులపై దాడులు జరగటాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని గారపాటి చౌదరి డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున హిందువులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నామని అన్నారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు చేరుకొని హిందూ ఆలయాలపై దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# చట్టాలపై మహిళలకు అవగాహన సదస్సు



**– మహిళల వేధింపులకు చట్ట ప్రకారం కఠిన చర్యలు**

**కైకలూరు,మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై, కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో టౌన్ ఎస్.ఐలు ఆర్.శ్రీనివాస్, వెంకట కుమార్‌లు ,వారి సిబ్బందితో కలిసి కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో గవర్నమెంట్ హై స్కూల్ నందు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఆటపాక గ్రామంలో గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించి, విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన పెంచేందుకు కార్యక్రమం నిర్వహించారు.

– ఆకతాయిల వేధింపుల నివారణ –తక్షణ సహాయం కోసం డయల్ 112 ఉపయోగించవచ్చని, సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సెంట్రల్ సైబర్ సెల్ ద్వారా సమస్య పరిష్కారం పొందవచ్చని, చుట్టుపక్కల అసాంఘిక కార్యకలాపాల సమాచారం 95550351100 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపవచ్చు. సమాచారదారుల గోప్యతను కాపాడతామని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజల సహకారం కీలకమని సమాజ శ్రేయస్సుకు అందరూ బాధ్యతతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటపాక గవర్నమెంట్ హైస్కూల్‌అధ్యాపకులుఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం చేయాలి

**– యన్.యన్.ఉమామహేశ్వరరావు ఎంపీడీవో**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమ కన్వర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎన్. ఎన్. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 10వ తేదీన జరుగు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అంగన్వాడి కేంద్రంలు నందు సంవత్సరము నుండి 5 సంవత్సరాలలోపు 1182 మంది పిల్లలకు. ప్రాథమిక పాఠశాలలు.హైస్కూల్ లు. ప్రైవేట్ స్కూల్ నందు 4344 మంది విద్యార్థులకు. మొత్తం 5,526 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు మాట్లాడుతూ నిలి పురుగులు జీర్ణాశయంలో చేరటం వలన రక్తహీనత. పోషకాహార లోపం. ఆకలి మందగించుట. కడుపునొప్పి. వికారం వాంతులు. బరువు తగ్గటం తదితర లక్షణాలు కలుగుతాయని తెలిపారు.అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో.ఎం ఈ ఓ వీరస్వామి. ఈ ఓ పి ఆర్ డి. తాళ్ల. మూర్తి బాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్ . కార్యదర్శి సత్తిబాబు. ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది. ఏ ఎన్ ఎం లు.ఎంఎల్ హెచ్‌పిలు.ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికుని పాడే మోసిన ఎమ్మెల్యే నాయకర్,చాగంటి



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** జనసైనికుడు అడబాల రమేష్ అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ మృతదేహాన్ని సందర్శించి జనసేన కండువాకప్పారు.పట్టణం లోని 15వ వార్డు పిచుపాలెం రమేష్ స్వగృహం వద్ద వారు మాట్లా డుతూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి అకాల మరణం చెందటం వారి కుటుంబానికే కాకుండా జనసేన పార్టీకి తీవ్ర నష్టమన్నారు. చిన్నవయసులో మృతి చెంది అందరినీ కలవ రపరిచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రమేష్ పాడె మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెంలో ఇండోర్ స్టేడియం పనులను ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఎన్నడూ చూడని అభివృద్ధికి ప్రజలు చూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పని చేసిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర అభివృద్ధి శూన్యం అన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని, గద్దెనెక్కిన జగన్ ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల్లో 20 సంవత్సరాల వెనకబాటుతనాన్ని చూసామని విమర్శించారు అభివృద్ధి అంటే ఏమిటో ఈ ఐదేళ్లలో చూపిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిధులు కొరతగా ఉన్నా సరే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చెప్పారు. ఒక పక్క రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తు న్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని తెలి పారు. వీరితోపాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గుండెనొప్పికి ఇంజక్షన్ ఉచితం

**– శాసనసభ్యులు చిర్రిబాలరాజు వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గుండె నొప్పికి ఇంజక్షన్ ఉచితంగా కూటమి ప్రభుత్వం అందిస్తుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రకటనలో పేర్కొంటూ పేదవాడి గుండెకు భరోసా ఉచిత ఇంజక్షన్ అని ప్రకటించారు. గుండెపోటుకు గురైన వ్యక్తి గంటలోపు టెనెక్టె ప్లేస్ ఇంజక్షన్ ఇస్తే మరల బ్రతుకుతాడని ఒక ఇంజక్షన్ ధర రూ.40వేలు ఉంటుందని అన్నారు. అటువంటి ఇంజక్షన్ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామీణ ప్రాథమిక ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. పేదలకు ఇదో వరమని కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా బాలరాజు పేర్కొన్నారు.

# రహదారి భద్రత చిహ్నాలపై విద్యార్థులకు అవగాహన

## - రవాణా శాఖ ఆర్టీవో మదన్ సూచన



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** రహదారి భద్రత చిహ్నాల పై అవగాహన కలిగి ప్రయాణం చేస్తే సురక్షితంగా ఉంటుందని విద్యార్థులు రహదారి చిహ్నా లపై అవగాహన పెంపొందించుకోవాలని రవాణా శాఖ జంగారెడ్డిగూడెం ఆర్టీవో మదన్ సూచించారు. శుక్రవారం జీలుగుమిల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో రహదారి భద్రత చిహ్నాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిహ్నాలపై అవగాహన పెంపొంది గ్రామస్తులకు వివరించాలని సూచించారు. రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందని ఆ దశలో రహదారి చిహ్నాలను గుర్తిస్తే వాహన ప్రమాదాలు నివారించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్ఫోన్ వాడరాదని, వేగం పెంచడం బ్రేక్ వేయడం వాహనం తిప్పడం వంటివి చేయరాదని సూచించారు. మద్యం మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపడం వలన ప్రమాదం బారిన పెడతామని అన్నారు. మీ ముందు వాహనాన్ని అధిగమించేటప్పుడు రోడ్డుపై ఉన్న తెలుపు పసుపు రంగు గీతాలను వేగంగా దాటవలెనని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. జీలుగుమిల్లిలోని శ్రీ విద్య నిధి పాఠశాలలో ఎస్సై పి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ప్రసాద్,నారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి, ఉపాధ్యాయులు బి వెంకటేష్, వీర్రాజు, పి నాగేశ్వరరావు, రత్నకుమారి, పిడి. టి.ఎల్లప్ప, శ్రీ విద్య నిధి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం మంగరాజు, కస్పాండెంట్ ఎంవి రత్నం, రామచంద్రరావు, కానిస్టేబుల్. కిషోర్, ఆటో యూనియన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

## - టిడిపి ఎస్.సి.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఉమ్మడి ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను ఏలూరు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నాయకత్వంలో భారీ మెజారిటీ చేకూర్చుదామని టిడిపి ఎస్.సి.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ విజ్ఞప్తి చేశారు. స్థానిక టిడిపి 3వ డివిజన్ లో కూటమి అభ్యర్థి పేరా భక్తుల రాజశేఖర్, విజయాన్ని కాంక్షిస్తూ బాలాజీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యావంతుడు,సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించేవాడు, శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై గళమెత్తి వారి సమస్యలను తీర్చగలిగేవాడు అయిన పేరాబత్తుల రాజశేఖరంని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ,కార్యదర్శి జాలా శివశంకర్, గాలి త్రిమూర్తులు,షేక్ రిజ్వానా సుల్తానా బేగం,వీరబత్తిన వనిత,జనసేన మూడవ డివిజన్ ఇన్చార్జి కొసనం ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# మార్టేరులో విహెచ్ఎస్ఎన్ డి కార్యక్రమం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మార్టేరు తోక హరిజన పేట అంగన్వాడీ కేంద్రం-03లో వి హెచ్ ఎస్ ఎన్ డి కార్యక్రమం నిర్వహిం చినట్లు సిడిపిఓ కృష్ణకుమారి శుక్రవారం తెలిపారు.

ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు టిహెచ్ఆర్, పోషణ వాటికి యందు పెంచిన ఆకుకూరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పోచమ్మ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్యఅతిథులుగా ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ గెలుచుకునేది ఎవరు?

## ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!




**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో! ఈ సీజన్కి ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరి స్తున్నారు. ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారు. ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారు. మెంటర్స్ మార్గదర్శకత్వంలో సోలో, డ్యూయెట్, గ్రూప్ యాక్ట్స్ వంటి క్లిష్టమైన రౌండ్లను ఎదుర్కొని ఆరుగురు కంటెస్టెంట్స్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు.ఆరంభం నుంచీ అద్భుతమైన ప్రదర్శనలతో రాణిస్తున్న సాత్విక్, మేఘన, వైష్ణవి, మోహన్, అభిజ్ఞ, మానస ఫినాలేకు చేరుకుని టైటిల్ బరిలో నిలిచారు. ఈ ఆరుగురు సరిగమప 16-ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్ట్లో ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్స్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హోరాహోరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16- ది నెక్స్ట్సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే మీ జీ తెలుగులో మాత్రమే!

# నిర్వాసితుల సమస్యలపై గ్రామసభ

## : ఆర్డీవో వెంకటరమణ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలో ఉన్న పోలవరం నిర్వహిస్తున్న కాలనీలో సమస్యలను తెలుసుకునేందుకు సభలు నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి, ఆర్ అండ్ ప్రత్యేక అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం హౌసింగ్ డేగా ప్రకటన చేసి జీలుగుమిల్లి మండలము లోని నిర్వాసితుల గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. శుక్రవారం తెల్లవరం, శివగిరి గ్రామాల వాసుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి తహసిల్దార్ ఉదయ్ కుమార్, హౌసింగ్ ఏఈ సీతారాముడు, పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నరసింహుడి కళ్యాణ మహోత్సవాలు

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐ ఎస్ రాఘవాపురంలో సుందరగిరిపై స్వయం వ్యక్తిగా తెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయని దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ వర్గాలు తెలిపాయి. 10వ తేదీ 11 గంటలకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం కొండ దిగువన లక్ష్మీనరసింహుడి కళ్యాణ తంతును పండితులు వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆలయ వర్గాలు తెలిపాయి.

# గుండెపోటు ఇంజక్షన్ పై అవగాహన



**నర్సాపురం,మేజర్న్యూస్:** అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు నుండి రక్షణ కొరకు టెనెక్ట్ ప్లస్ ఉచిత ఇంజెక్షన్ పై ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న స్టెమి సెంటర్ అధ్వర్యంలో అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు నుండి రక్షణ కొరకు టెనెక్ట్ ప్లస్ ఉచిత ఇంజెక్షన్ పై మండలం లోని ప్రాథమిక ఆసుపత్రులలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు ఈ సందర్భంగా వివరించారు. ఆసుపత్రి జనరల్ మెడిసిన్ డా.ఎస్.ఎస్.సుహాస్ మాటాడుతూ మీ కుటుంబంలోని వ్యక్తులకు, బంధువులకు, స్నేహితులకు, సహోద్యోగులకు లేదా మీకు గాని అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినపుడు వెంటనే 108 అంబులెన్స్ కి గాని లేదా దగ్గరలో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి,జిల్లా ఆసుపత్రికిగాని సాధ్యమైనంత వరకు వెంటేనేగాని లేదా మొదటి గంటలోపు గానీ తీసుకొని వెళ్లాలని సూచించారు. అకస్మాత్తుగా గుండెపోటుతో బాధపడే రోగులను గోల్డెన్ అవర్లో రక్షించేందుకు టెనెక్టెప్లస్ ఇంజెక్షన్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో ఉంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సురింటెండెంట్ డాక్టర్లు సుప్రియా, సుహాస్, శిరీష, రాజేశ్, విజయ శాంతి ,కాంతి ప్రియా, లీలా శివ మారుతి ,నవీన్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి, హెడ్ నర్స్ కృపావరం ,ప్రమీల, సౌదామణి,బాల నాగమ్మ, ఐసిటిసి కౌన్సిలర్ జేసు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు

## – మద్యం సేవించి వాహనాలు నడప వద్దు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా శుక్రవారం భీమవరం భారతీయ విద్యాభవన్ స్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు,బస్సు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వి.రమణ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు 18 సంవత్సరములు వయసు నిండకుండా మోటార్ వాహనాలు నడపవద్దని నడిపిన ఎడల వారే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులు అవుతారని,కారులో ప్రయాణించినప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. స్కూల్ బస్ డ్రైవర్లు అందరూ వాహనం నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం ప్రకారం స్కూల్ బస్సు నిర్వహణలో స్కూలు యాజమాన్యం బాధ్యతలు డ్రైవరు బాధ్యతలు,రవాణా శాఖ బాధ్యతల గురించి వివరించారు. డాక్టర్ హనుమ లక్ష్మి ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స , గుడ్ సార్మాటిన్ లా గురించి వివరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ టీజే దేవీ పద్మ మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థులకు రోడ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ గురించి, డ్రైవర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఎన్సిసి ఆఫీసర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు డిస్టెన్స్ గా ఉండాలని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో యు ఆర్ కె రవిరాజు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ వర్మ, కల్చరల్ డిపార్ట్మెంట్ ప్రభావతి, 200 మంది విద్యార్థిని, విద్యార్థులు, డ్రైవర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి






ఏలూరు,మేజర్ న్యూస్ : వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం గం 11 .30 ని లకు ఏలూరు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వెట్టి చికారీ వ్యవస్థ నిర్మూలనపై గ్రామ మహిళా సంరక్షణా కార్యదర్శులకు (మహిళా పోలీసులకు),ఇతర ప్రభుత్వ శాఖల వారికి అవగాహన సమావేశం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కె.రత్న ప్రసాద్ పవర్ పాయింట్ ప్రేసెంటేషన్ ద్వారా వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనపై గ్రామ మహిళా సంరక్షణా కార్యదర్శులకు మహిళా పోలీసులకు,ఇతర ప్రభుత్వ శాఖల వారికి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరీ పై మాట్లాడుతూ జిల్లాలో వెట్టి చికారీ వ్యవస్థ నిర్మలనకు ప్రత్యేక డ్రైవ్‌ని నిర్వహించాలని అన్నారు. ఏలూరుజోన్ సంయుక్త కార్మిక కమీషనరు ఎ.రాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛగా పని చేసుకొనే హక్కు కల్పించారని నిర్బంధంగా పని చేయించారాదని ఆవిధంగా పని చేయించినచో చట్ట ప్రకారం పోలీసు, రెవిన్యూ అధికారుల సహాయంతో తగు చర్యలు తీసుకొంటామని తెలిపారు.

పి.శ్రీనివాస్, ఉప కార్మిక కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడయినా ఎ ప్రదేశం లేదా సంస్థలో అయినా నిర్బంధంగా పని చేయించడం గమనించినట్లయితే పోలీసు,రెవిన్యూ, కార్మిక,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులకు తెలియ పరచాలని కోరారు. కార్యక్రమములో ఏ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్,పి. వెంకటేశ్వర రావు, చైర్మన్ ,సిడబ్ల్యూసి ఎం.సుబ్బా రావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ,ఎస్ఐ వి. కాంతిప్రియ ,శారద, పీడీ,ఐసిడిఎస్, సమగ్ర శిక్ష ఎపిసి పంకజ్ కుమార్, సూర్య చక్రవేణి, డిసిపిఓ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు,బాలికలు,వృద్ధుల భద్రత కోసం అభయ రక్షక దళం కృషి






**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా మహిళలు, బాలికలు, వృద్ధుల భద్రతను పరిరక్షించేందుకు అభయ రక్షక దళం ప్రత్యేకంగా ఏర్పాటైంది. ఈ సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు టోల్-ఫ్రీ నంబర్ 112 అందుబాటులో ఉంది. సైబర్ నేరాల పట్ల అవగాహన- బ్యాంక్ ఫ్రాడ్ జాబ్ ఫ్రాడ్ , సైబర్ మోసాల నుండి ప్రజలు ఎలా రక్షించు కోవాలో,గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 పై అవగాహన కల్పించడం. విద్యార్థినులపై ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన -అనైతిక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక అభయ మహిళా రక్షక దళ బృందాల ఏర్పాట్లు. అన్యాయాల నివారణ కోసం ప్రత్యేక హెల్ప్ లైన్: ఏలూరు జిల్లా కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 9550351100 నెంబరు ద్వారా ఫిర్యాదులు అందించవచ్చు.

ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో సిబ్బంది బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు,ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో అభయ మహిళా రక్షక దళ సభ్యులు నిఘా పెట్టి, మహిళలకు బాలికలకు,వృద్ధులకు అత్యవసర సహాయాన్ని అందిస్తారు. ఈ చర్యలు మహిళల భద్రతను పెంపొందించడమే కాకుండా,సమాజంలో శాంతి,భద్రతను స్థిరంగా కొనసాగించేందుకు ఉపయోగపడతాయి. ప్రజలు వారి చుట్టూ జరిగే అన్యాయాలను చూస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సిఐ కోరారు.

# బేటి బచావో-బేటి పడావో



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** మార్టేరు అంగన్వాడీ కేంద్రాలు– 05, 06 నందు బేటి బచావో–బేటి పడావో కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చూపెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి టీచర్ సుధారాణి, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిక్కా భీమేశ్వరావు నామినేషన్ దాఖలు





ఏలూరు,మేజర్‌న్యూస్ : తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న చిక్కా భీమేశ్వరరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కార్మిక సంఘాల నాయకులు, పలువురు నగర ప్రముఖులు, మేధావి వర్గాలు చెందిన వారితో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే, శారద దంపతుల విగ్రహాలకు చిక్కా భీమేశ్వరరావు దంపతులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కలెక్టరేట్ కు చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కు నామినేషన్ పత్రాలను చిక్కా భీమేశ్వరరావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరిస్తూ పేద వర్గాలకు న్యాయ సహాయం చేస్తున్నానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తాను ఎక్కడికి వెళ్లినా పట్టభద్రులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులకు చిక్కా భీమేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# పాతికేళ్ల బ్యాడ్జిని చూసి భావోద్వేగానికి గురైన అంతర్జాతీయ సువార్తికులు డా.పాల్ దినకరన్

## – ఆర్.సి.యం పీఠం వికార్ జనరల్ డా.బాలకు అభినందన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జీసస్ కాల్స్ ఏసు పిలుచుచున్నాడు సభలు 25 ఏళ్ల కిందట జరిగిన ఏలూరు సి ఆర్ ఆర్ కళాశాలలో తన తండ్రి డీజే దినకరన్ వచ్చి సువార్త ప్రకటన చేశారని, మళ్ళీ ఇప్పుడు జీసస్ కాల్స్ ఏసు పిలుచుచున్నాడు సభలకు రావడం అత్యంత సంతోషంగా ఉందని అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ పాల్ దినకరన్ అన్నారు. ఈ సందర్భంగా సభల నిర్వహకులు మన్నా చర్చి పాస్టర్ ఎం. జ్యోతి రాజు నివాసంలో ఆయన మాట్లాడుతూ ఆర్.సి.యం ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ బాల 25 ఏళ్ళు కిందట ఏలూరు సి ఆర్ కళాశాలలో జరిగిన జీసస్ కాల్స్ ఏసు పిలుచుచున్నాడు మహాసభలు నిర్వహించారని వివరించారు.ఫాదర్ బాల మాట్లాడుతూ జరిగిన జీసస్ కాల్స్ ఏసు పిలుచుచున్నాడు మహాసభలకు తాను చైర్మన్ గా వ్యవహరించానని, మీ తండ్రి డిజె దినకరన్ వచ్చి సువార్త ప్రకటించారని, 25 ఏళ్ల కిందటి చైర్మన్ బ్యాడ్జిని ఫాదర్ బాల చూపించారు. ఆ బ్యాడ్జిని చూసిన పాల్ దినకరన్ భావోద్వేగానికి గురయ్యారు. ఆధ్యాత్మిక అభివృద్ధి క్రమశిక్షణ నిబద్ధత దేవునికి ఇష్టమైన అంశాలని, ఫాదర్ బాలకు మెండుగా దేవుని దీవెనలు ఉంటాయని అన్నారు. అనంతరం పాల్ దినకరన్ ఫాదర్ బాలను అభినందించారు.

# ఏలూరులో కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు




**– క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం అమలుకు రూ.2.16 కోట్లతో పనులకు ఆమోదం**
**– అధికారులకు జేసి ధాత్రిరెడ్డి ఆదేశం**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ క్లీన్ ఎయిర్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు నగరంలో వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి , ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశి ంచారు. వాయు కాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి దేశంలోని వాయుకాలుష్యం కలిగిన నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు.వాటిలో ఏలూరు నగరం ఒకట న్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏలూరు నగరంలో వాయు కాలుష్య నియ ంత్రణకు రూ 2. 16 కోట్ల రూపా యలతో పనులు చేపట్టుటకు సమావేశం ఆమోదించిందన్నారు. రూ.75 లక్షల రూపాయలతో జిల్లా పోలీసు శాఖ వారు,1.31 కోట్ల రూపాయలతో వాయు కాలుష్య నియంత్రణకు ఏలూరు నగరపాలక సంస్థ ప్రతిపాదిం చిన రోడ్ల నిర్మాణ, మరమ్మత్తు పనులను సమావేశం ఆమోదించింది. ఎలక్ట్రికల్,సి.ఎన్.జి వాహనాలను ప్రజలు వినియోగిం చేలా ప్రోత్సహించాలన్నారు. సమావే శంలో జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు,కన్సల్టెంట్ ఏ.కోమలి, సామజిక వన విభాగం జిల్లా అటవీ శాఖాధికారి కళ్యాణి,జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు,, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భాను ప్రతాప్,ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం, రహదారులు భవనాల శాఖ ఈఈ కిషోర్ బాబూజీ,ప్రభృతులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ 'పాక'కుమార్తె వివాహ వేడుకలు



**భీమవరం,మేజర్ న్యూస్:** సమీపంలోని పెదఅమిరం రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్ లో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాక వెంకట సత్యనారాయణ కుమార్తె వివాహ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ,ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు,శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు,పిఎసి చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర్రాజు, బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్, జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి చినబాబు బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ అధ్యక్షులు నార్ని తాతాజీ, కోళ్ల నాగేశ్వరరావు, మెంటే పార్ధసారథి, గూడూరి ఉమాబాల, వేంద్ర వెంకటస్వామి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు పెద్ద ఎత్తున విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి : జిల్లా ఎస్పి



**ఏలూరు,మేజర్ న్యూస్:** పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్‌ను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లు,విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ వారి సమస్యలు గురించి ఎస్పీకి తెలియచేశారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.

ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రధాన కార్యాలయం ఎ1 సాల్మన్ రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతి ఆర్.కృష్ణయ్యతోనే సాధ్యం

**– రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని**




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గనరేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఓబీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టడానికి నా వంతు కృషి చేస్తానని, బీసీలు అభ్యున్నతికి నిరంతరం పోరాడతానని నేను పదవుల కోసం రాలేదని, బీసీలు ప్రతినిధిగా చట్టసభల్లో అడుగుపెట్టానని, పదవులు కోసం కాదు బీసీల గళం వినిపించడానికి వచ్చానని అన్నారు. ఒకప్పుడు నా నేతృత్వంలోని పనిచేసిన బీసీ నాయకులు శుక్రవారం ఎంపీలు, ఎమ్మెల్యే లు, ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నతమైన స్థితిలో ఉన్నారని అన్నారు. జనాభాలో బీసీలు అధిక శాతంలో ఉన్న చట్టసభల్లో మాత్రం తక్కువగా ఉన్నారని వచ్చే ఎలక్షన్లో బీసీలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు గా పోటీ చేసే విధంగా తయారు చేయాలన్నది నా అభిమతం అని కృష్ణయ్య అన్నారని తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని.మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య నేతృత్వంలోని బీసీల అభ్యున్నతి కోసం మేమందరం కలిసి పోరాడుతున్నామని, దేశ వ్యాప్తంగా ఓబిసి.రిజర్వేషన్లు కల్పించాలని చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టే వరకు ఉద్యమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జు కృష్ణ, ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ పేనికి శ్రీనివాస్, చింత శ్రీను.విక్రమ్.శారద,తదితరులు పాల్గొన్నారు,

# 10 సంవత్సరములలోపు పిల్లలకు నులి పురుగుల మాత్రలు వేయాలి




**ఇరగవరం ,మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై అందరికి అవగాహన కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరములలోపు పిల్లలకు నులిపురుగు ఉండే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులకు దీనిపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి 3నెలలు, లేక 6నెలలకు ఒకసారి నులిపురుగులు మందులు ఇప్పించాలని చెప్పారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి పిల్లల ఆరోగ్యానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యస్. శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి 2 జి. ప్రసాదరావు,మండల వైద్యాధికారి క్రాంతిరెడ్డి,ఎమ్.పి.హెచ్.ఓ సురేష్,ఐ. సి.డి.యస్ సూపర్వైజర్ ఎన్. కాంతికుమారి, ఆశా వర్కర్లు,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రక్కన నిలబడిన వ్యక్తిని ఢీకొట్టిన కారు : పరిస్థితి విషమం



పెంటపాడు,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రక్కన నిలబడిన వ్యక్తిని వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం తెల్లవారు జామున పెంటపాడు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెంటపాడు గ్రామానికి చెందిన బిల్లగుర్తి బాబ్జి (62) కూలి పని చేసుకొని జీవిస్తున్నాడు. ప్రతిరోజు పనిలోకి వెళ్లే రీతిగానే ఈరోజు కూడా తెల్లవారుజామున నాలుగు గంటలకు తన మోటార్ వాహనంపై బయలు దేరిన బాబ్జి పెంటపాడు ఊరచెరువు వద్ద ఉన్న జియో ఆఫీస్ వద్ద నిలబడి ఉన్నాడు. అదే సమయంలో భీమవరం నుండి తాడేపల్లిగూడెం వైపుకు వెళ్తున్న కారు వేగంగా వచ్చి నిలబడి ఉన్న బాబ్జిని ఢీ కొట్టి అనంతరం కొబ్బరిచెట్టును ఢీ కొట్టి ప్రక్కనే ఉన్న బోదెలో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో బాబ్జికి తలకు తీవ్రగాయలవ్వగా కారులో వస్తున్న వ్యక్తులకు స్వల్పగాయాలు అయ్యాయి బాదితున్ని చికిత్స నిమిత్తం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. అయితే బాబ్జి పరిస్థితి కొంత విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెంటపాడు పోలీసులు వివరాలు తెలుసుకొని నమోదు చేసుకున్నారు.

## జోనల్ ఆర్‌టిసి చైర్మన్ అప్పల నాయుడుతో ఆటో యూనియన్ నాయకుల భేటీ



ఏలూరు,మేజర్ న్యూస్: కొత్త బస్టాండ్ పరిధిలో ఉన్న ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విజయవాడ ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడుతో భేటీ అయ్యారు.. వారికున్న పలు సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నాయకులు కోరారు.వెంటనే స్పందించిన జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఆర్టీసీ అధికారులతో యూనియన్ వారికి ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఆయన కార్మికులకు సూచించారు.